క్లుప్తంగా

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

యాలాల: రెండేళ్లుగా పెండింగ్‌లోని బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీయూటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండేళ్లుగా సరెండర్ లీవులు, జీపీఎఫ్, మెడికల్ బిల్లులతో పాటు పలురకాల అలవెన్సులు ట్రెజరీ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బిల్లులన్నీ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి మంజూరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతు కుటుంబాలకు అండగా ఉంటాం

కుల్కచర్ల: రైతు కుటుంబాలకు అండగా ఉంటామని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య పేర్కొన్నారు. మంగళవారం చెల్లాపూర్ గ్రామానికి చెందిన కొండ అనంతయ్య ఆకస్మికంగా మృతి చెందారు. మృతుడు సహకార సంఘంలో సభ్యత్వం ఉన్నందున పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య బాధిత కుటుంబానికి రూ. 9వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్‌కుమార్, కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం

కుల్కచర్ల: సార్వత్రిక ఎన్నికల సమయంలో అభివృద్ధిపనుల నిమిత్తం బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. చౌడాపూర్ మండలం పుర్సంపల్లి గ్రామంలో బీటీరోడ్డు నిర్మాణం నిమిత్తం శిలాఫలకాన్ని నిర్మించారు. మంగళవారం ఈ విషయాన్ని గమనించిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ విషయంలో స్థానిక గ్రామస్తులు కొందరు ఇతర పనులు నిర్వహిస్తున్నక్రమంలో అనుకోకుండా కూలిందని వారి దృష్టికి తెచ్చారు.



కూల్చివేసిన శిలాఫలకం

పేరుకే పోలీస్ స్టేషన్..!



దుద్యాల్ పోలీస్ స్టేషన్

- భవనం తాత్కాలికం
- సేవలు అంతంత మాత్రం
- కార్యకలాపాలన్నీ మండల పోలీస్ స్టేషన్లోనే
- అందుబాటులో లేని ఫర్నిచర్, సాంకేతిక సామగ్రి
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండల వాసులు, ఫిర్యాదుదారులు

దుద్యాల్: మండల కేంద్రంలో తాత్కాలిక భవనం ఏర్పాటు చేసి ఇటీవలే పోలీస్ స్టేషన్ సేవలను నిర్వహిస్తున్నారు. కాని పూర్తిస్థాయిలో కార్యకలాపాలను ప్రారంభించడం లేదని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. మండలంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసున్న ఆయా గ్రామాల పరిధిలోని పాత పోలీస్ స్టేషన్‌కే వెళ్లాల్సి వస్తుంది. మండల పరిధిలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా, గొడవలు జరిగినా, ప్రమాదాలు సంభవించినా కేసు నమోదుకు సంబంధించి పాతపోలీస్ స్టేషన్‌కే పంపిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని హకీంపేట్ గ్రామ శివారులో రైతు పొలంలోని కందుల మిషన్‌లో పడి మహిళ మృతి చెందిన సంఘటనకు సంబంధించిన కేసును కోస్గి పోలీస్ స్టేషన్‌లో నమోదుచేయించారు. దుద్యాల్ సమీపంలో బైకులు ఢీ కొన్న సంఘటనలో బొంరాస్ పేట్‌లో నమోదు చేశారు. సాధారణ కేసులు తప్పా ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన అన్ని కేసులు కూడా పాత పోలీస్ స్టేషన్లోనే నమోదు చేస్తున్నారు. దుద్యాల్ పోలీస్ స్టేషన్ ఇంకా ఆన్‌లైన్లో అందుబాటులో లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తుంది.

కాలయాపన..

పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి దాదాపు నెల కావస్తున్నా నేటికి కంప్యూటర్లు, నెట్ కనెక్షన్లు అందుబాటు లేక కాలయాపన చేస్తున్నారు. అలాగే పోలీస్ స్టేషన్లో ఉండాల్సిన ఫర్నిచర్ కూడా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదు. దీంతో అవి అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుద్యాల్ మండల పరిధిలోని గ్రామాల్లో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తున్న తరుణంలో గతంలో లగచర్లలో అవాంఛనీయ సంఘటన జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత ఏర్పడిన పోలీస్‌స్టేషన్‌లో నేటికి సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురాలేదు.

పాత మండలపోలీస్ స్టేషన్లోనే కేసుల పరిష్కారం

దుద్యాల్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ భవనంతో పాటు సేవలు తాత్కాలికంగా ఉన్నాయనే అపోహ ప్రజల్లోకి వేగంగా వెళ్తుంది. ఎందుకంటే మండలంలో ఎలాంటి సంఘటనలు సంభవించినా పాత మండల పోలీస్ స్టేషన్‌కే కేసులను పంపిస్తున్నారు. దీంతో ప్రజలు నిరాశ చెందుతున్నారు. పోలీస్ స్టేషన్ అందుబాటులోకి తీసుకువచ్చారనే సంతోషం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి అన్ని సేవలను ఈ పోలీస్ స్టేషన్‌లోనే నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

త్వరలో సేవలు ప్రారంభం



పోలీస్ స్టేషన్ ఏర్పడి నెల రోజులు గడిచింది. ప్రస్తుతం ఎఫ్ఐఆర్‌లన్నీ ఆయా గ్రామాల పాత పోలీస్ స్టేషన్లలోనే నమోదు చేస్తున్నారు. మా దృష్టికి వచ్చిన మండల పరిధిలోని గ్రామాలకు చెందిన కేసులు పాత స్టేషన్లకే రెఫర్ చేస్తున్నాం. సాధారణ కేసులు నమోదు చేసుకుంటున్నాం. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరిస్తున్నాం. మండలంలో శాంతి భద్రతల స్థాపనకు కృషి చేస్తాం.

– భరత్ రెడ్డి, ఎస్ఐ, దుద్యాల్

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ నూతన కమిటీ



కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ నూతన కార్యవర్గం

తాండూరు టౌన్: కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం నియమించారు. గౌరవ అధ్యక్షుడిగా కె రాములు, అధ్యక్షుడిగా కె శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బి శ్రీనివాస్, ఎస్ వెంకటప్ప, డి లక్ష్మణ్, ఎం వెంకటప్ప, ప్రధాన కార్యదర్శిగా డి వెంకటయ్య, సహ కార్యదర్శులుగా పి ప్రకాశ్, ఎం బలరాం, కోశాధికారిగా జె నరేశ్, కార్యవర్గ సభ్యులుగా డి వీరేశం, ఎం ఆశప్ప, బి నర్సిములు, ఎం అశోక్, కె శంకర్, జె రాములును నియమించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ నూతన కమిటీ సీఐటీయూ అనుబంధ యూనియన్‌గా కొనసాగుతుందన్నారు. ఏళ్ల తరబడిగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్‌ని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ సమస్యల పరిష్కారానికి సీఐటీయూ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు చేస్తామన్నారు.

విహారయాత్రలతో విజ్ఞానం

కొడంగల్ రూరల్: విద్యార్థులకు విహార యాత్రలతో విజ్ఞానం పెంపొందుతుందని నవీన ఆదర్శ ప్లే హైస్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేశ్‌రాజ్ పేర్కొన్నారు. మూడు రోజులుగా పాఠశాలకు చెందిన విద్యార్థులు విహారయాత్రలో భాగంగా సాలర్‌జంగ్ మ్యూజియం, జలవిహార్, వరంగల్ కోట, వేయి స్తంబాల గుడి, భద్రకాళి ఆలయం, రామప్ప దేవాలయం, సమ్మక్క, సారక్క, జంపన్నవాగు, యాదాద్రి టెంపుల్ తదితర ప్రాంతాలకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, స్కూల్ ఫౌండర్ లక్ష్మి వెంకటయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు

దోమ: సంక్షేమ పథకాలను అర్హులకే మంజూరు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి మల్లేశ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలతో పాటు అర్హులను గుర్తించాలని ఆదేశిస్తే.. కొందరు అధికార పార్టీ నేతలు హడావిడి చేస్తూ సొంత పార్టీ నాయకులకే లబ్ధిచేకూరేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేశ్‌రెడ్డి ప్రజాపాలనలో భాగంగా నిర్వహించిన ఓ గ్రామ సభలో అభ్యంతరకర వ్యాఖ్య చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామ సభలు కేవలం నామమాత్రంగానే నిర్వహిస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు చెప్పిన వారికే పథకాలు మంజూరవుతాయని చెప్పడం సిగ్గు చేటని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అర్హులను గుర్తించి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సబ్ డివిజన్‌గా ఏర్పాటు చేయండి

తాండూరు రూరల్: పెద్దేముల్ మండలాన్ని సబ్ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని మంగళవారం గ్రామసభలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి వ్యాపారులు వినతిపత్రం అందజేశారు. పెద్దేముల్ మండల కేంద్రాంలో పంచా యతీరాజ్ ఏడీ, వ్యవసాయశాఖ ఏడీ, విద్యుత్ ఏడీ, పోలీస్ సర్కిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే

మోటివేషనల్ స్పీకర్ హన్మంత్ రెడ్డి

తాండూరు టౌన్: దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని మోటివేషనల్ స్పీకర్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం స్థానిక తులసీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో శ్రీరామకృష్ణ సేవా సమితి తాండూరు శాఖ పలు పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ వివేకానందుని ఉత్తేజపూరిత ఉపన్యాసాలను ప్రతీ విద్యార్థి అనుసరించాలన్నారు. ఆయన భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ స్థాయికి చేర్చిన మహనీయుడని గుర్తు చేశారు. మహాభారత, రామాయణంలోని వ్యక్తిత్వ విలువలను పాటించాలన్నారు. స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం, అంబేడ్కర్ జీవిత విశేషాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షుడు బస్వరాజ్, అధ్యక్షుడు బాలకృష్ణ, జనార్ధన్, మోహన్ రెడ్డి, కల్వ రవికుమార్, వెంకట్, శ్రీనివాస్ రెడ్డి, నరహరి, ప్రభుశంకర్, గోపీచంద్, సుబ్బారావు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి ప్రదానం

వర్గీకరణతోనే న్యాయం

ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలోని రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మాదిగలు ఐక్యంగా ఉంటూ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాశ్ మాదిగ, సీనియర్ నాయకుడు సోమశేఖర్, అంబేడ్కర్ సంఘం తాలూకా అధ్యక్షుడు రమేశ్‌బాబు, మాజీ సర్పంచు రమేశ్‌బాబు, డాక్టర్ వెంకటేశ్వర్లు, దస్తప్ప, ఫకీరప్ప, దాము, బసప్ప, మాసని వెంకటయ్య, మలక్కప్ప తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

రోడ్ల అభివృద్ధికి చర్యలు

బొంరాస్‌పేట: రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని మండల అధ్యక్షుడు నర్సింలుగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వడిచర్ల నుంచి ఊరెనికితండా వరకు రూ.1.25కోట్లతో బీటీరోడ్డు పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామానికి నిధులు మంజూరుచేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, రాంచంద్రారెడ్డి, నర్సింలు నాయుడు, దేశ్యానాయక్, మల్లికార్జున్, అంజిల్ రెడ్డి, భీమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న నర్సింలుగౌడ్

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



బాధిత వ్యక్తికి చెక్కు అందజేస్తున్న భీంరెడ్డి

కుల్కచర్ల: సీఎం సహాయనిధి పేదలకు వరమని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన చాపల రాజేశ్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదలకు మెరుగైన చికిత్సకోసం ఈ సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జోగు వెంకటయ్య, ఆనందం, కృష్ణయ్య, మోత్కూరు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

అనంతగిరి: అయోధ్య శ్రీరామ మందిరం బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించి ఏడాది పుర్తయింది. ఈ సందర్భంగా మంగళవారం ఆర్యవైశ్య సంఘం వికారాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య మంటపంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం గావించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేశ్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న భక్తులు

కళాశాల నిర్మాణానికి విరాళం



ఎమ్మెల్యేకు విరాళం అందజేస్తున్న దాత కృష్ణ

షాద్‌నగర్: దాతల సహకారంతో పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి మంగళవారం మండల పరిధిలోని వెలిజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత దేవగిరి కృష్ణ రూ.51వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు విరాళానికి సంబంధించిన నగదును అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. సమాజసేవ చేయడానికి ప్రతిఒక్కరూ ముందుండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చాకలి నర్సింలు, జాంగారి జంగయ్య, రాజు, రవి, జగన్, శేఖర్, తిరుపతి యాదవ్, వెంకటేశ్‌గౌడ్, చిన్న శివరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామసభల్లో దరఖాస్తుల వెల్లువ



అనంతగిరి: సిద్దులూర్ గ్రామసభలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీడీఓ వినయ్‌కుమార్ తదితరులు

తాండూరు: అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తామని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండస్వప్నపరిమళ్ అన్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు నుంచి 8వ వార్డు వరకు, 24, 25వ వార్డులలో సభలు నిర్వహించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం 6 గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోల్ల బాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి, మేనేజర్ నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్: కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప పేర్కొన్నారు. తాండూరు మండలం మల్కాపూర్, కోత్లాపూర్, పర్వాతపూర్ గ్రామసభల్లో పాల్గొన్నారు.

అనంతగిరి: గొట్టిముక్కలలో నిర్వహించిన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సిద్దులూర్‌లో ఎంపీడీఓ వినయ్‌కుమార్, పులుసుమామిడిలో ఏఓ ప్రసన్నలక్ష్మి, మైలార్‌దేవరాలంపల్లిలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రవి కుమార్, సర్పన్‌పల్లిలో ఎంపీఓ దయానంద్, కొటాల గుడెంలో హార్టికల్చర్ అధికారి కమల, ఎర్రవల్లిలో ఇరిగేషన్ ఏఈ, గోధుమగూడలో ఎంఈఓ బాబుసింగ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. లబ్ధిదారులనుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ధారూరు: ధారూరు మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన గ్రామ సభల్లో అన్ని పథకాలకు దరఖాస్తులు అందజేశారని ఎంపీడీఓ నర్సింహులు తెలిపారు.

దౌల్తాబాద్: మండలంలోని ఈర్లపల్లి, ర్యాలగుట్టతండా, నాగసార్, యాంకి, అల్లాపూర్, చల్లాపూర్ గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. జాబితాల్లో పేర్లు రాని లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దారు గాయత్రి, డీఈ, చాంద్‌పాషా, ఏఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

యాలాల: మండలంలోని అచ్యుతాపూర్, అడాల్‌పూర్, అగ్గనూరు, జుంటుపల్లి, అన్నసాగర్, బాణాపూర్, తిమ్మాయిపల్లి, ముద్దాయిపేట, బెన్నూరు, చెన్నారం, దేవనూరు, ఎన్కెపల్లి, సంగెంకుర్దు తదితర గ్రామాల్లో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మొత్తం 1,062 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ పుష్పలీల తెలిపారు.

కుల్కచర్ల: ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి పేర్కొన్నారు. బండవెల్కిచర్ల గ్రామంలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, ఎంపీడీఓ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల్: మండల పరిధిలోని అల్లిఖాన్ పల్లి, లగచర్ల, ఎక్కచెరువుతండా, సాగారం తండా, ఈర్లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభల్లో ప్రభుత్వం అందించే రేషన్ కార్డులకు సంబంధించిన మార్పులు చేర్పులు, కొత్త రేషన్ కార్డులకు సంబంధించి, ఇందిరమ్మ ఇళ్ల, రైతు భరోసా దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి తహసీల్దార్ కిషన్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నిర్భయంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పరిగి: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేల కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని 2వ, 4వ వార్డుల్లో వార్డుసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు రవీందర్, అర్చన, రవికుమార్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం: అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రాములు అన్నారు. యాచారం, సుల్తాన్‌పూర్, మాలసోమారంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోట్‌పల్లిలో..

కోట్‌పల్లి మండలంలోని అన్నాసాగర్, బీరోల్, ఇందోల్, రాంపూర్ నిర్వహించారు. ఎంపీడీఓ డానియల్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వ పథకాల అర్హుల జాబితాను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దోమ: గ్రామ సభల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించినునట్లు ఎంపీడీఓ మహేశ్‌బాబు, తహసీల్దార్ పురుషోత్తం వెల్లడించారు. దోమ మండల పరిధిలోని దాదాపూర్, దిర్సంపల్లి, బ్రాహ్మణపల్లి, దిర్సంపల్లితండా, గుండాల, కొత్తపల్లి, బొంపల్లి, శివారెడ్డిపల్లి, ఐనాపూర్, బాస్‌పల్లి, లింగంపల్లి, ఊటుపల్లి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు.

మర్పల్లి: అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేస్తామని మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని సిరిపురం, మర్పల్లి, కోట్‌మర్పల్లి, మొగిలిగుండ్ల, కొంషేట్‌పల్లి, వీర్లపల్లి, దామస్తాపూర్, జంషాద్‌పూర్, పెద్దాపూర్, ఘణాపూర్, శాపూర్ గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునిరొద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్ తదితరులు

ఈసారి కూడా నిరాశే



ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు మహమ్మద్ ముజీబ్. పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామం. తాండూరు పట్టణంలో ఓ ప్రయివేటు పాఠశాల బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నారు. అతనికి ముగ్గురు సంతానం. రేషన్‌కార్డు కోసం అనేక సార్లు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో కూడా అర్జీ పెట్టుకున్నారు. మంగళవారం గాజీపూర్‌లో నిర్వహించిన గ్రామ సభలో లబ్ధిదారుల జాబితాలో ముజీబ్ పేరు రాలేదు. ఈసారి కూడా మంజూరు కాలేదని ముజీబ్ నిరాశ వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో తనకు రేషన్‌కార్డు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా వస్తుందని ఎదురు చూసినా తనకు నిరాశే మిగిలిందన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి తనకు రేషన్‌కార్డు మంజూరు చేయించాలని వేడుకున్నారు.



విద్యుత్ స్తంభానికి..

మర్పల్లి మండల పరిధిలోని కుడుగంట గ్రామానికి వెళ్లే పంచాయత్‌రాజ్ రోడ్డు పక్కన ఓ రైతు పొలంలో చిక్కుడు కాయల తీగకాసింది. అది విద్యుత్ స్తంభానికి అల్లుకుని ఏపుగా పెరిగి చూపరులను ఆకట్టుకుంది.

– మర్పల్లి

పీహెచ్‌సీలో కాన్పుల సంఖ్య పెంచాలి

డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయలక్ష్మి

కేశంపేట: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల సంఖ్యను పెంచాలని షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమంలో పాల్గొని ఓపీని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రోగులతో ప్రేమగా ఉండాలని, గ్రామాల్లో బీపీ, షుగర్ రోగులకు మందులను అందించాలని సూచించారు. గర్భిణులకు హైరిస్క్ కాకుండా నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలన్నారు. గర్భిణులకు పోషకాహారం గూర్చి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిత, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఉపేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, మెర్సిలిన్, హన్మంతు, రవికుమార్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions and authorization of my client **Kazam Khan S/o Jan Mohd. Khan,** age: 66 years, Occ: Business, R/o Malkhed Tq. Sedam, Dist. Kalaburagi (Karnataka State) do hereby issue this following public Notice.

1. That, Mohd. Ahmad Shaik S/o Late Mohammed KhaJa Shaik, has entered into an Memorandum of Understanding/ Agreement on 21-02-2021 at Tandur with my Client on the following terms and conditions. That you No.1 has also executed an SPA i.e. Special Power of Attorney appointing my client as Attorney Holder of Mohd. Ahmad Shaik to do all the acts which are mentioned in the said SPA.

2. That as per the terms and conditions of the said Memorandum of Understanding/ Agreement dated: 21.01.2021, that my client was appointed as the authorized Representative of Mohammed Ahmed Shaik to appear before various offices including Revenue and Police and also in Court Cases in respect of the properties situated Telangana and Karnataka State. It was also agreed between Mohd. Ahmad Shaik and my Client, that my client has to bear all the expenses for settlement of the dispute in respect of the properties situated in Telangana and Karnataka State and also to search out the properties standing in the name of Yusuf Jumani, Fatima Bee and Sher Banu and it was also agreed between my client and Mohammed Ahmed Shaik after the recovery of possession and after the settlement of the disputes my client is the owner to the extent of 50% (fifty) percent of the properties.

3. That my client has put in lot of hard work and labour and spent huge amount of money before various offices and authorities and got recovered a property i.e. land bearing Sy. No. 116/2 situated in Korvithed (V), Basheerabad (M), Vikarabad District.

4. It is pertinent to mention here that my client is owner of the land bearing Sy. No. 116 of Korvichad (V), Basheerabad (M), to the extent of 50% fifty percent and the sale deed executed by Mohd. Ahmad Shaik.

5. It is informed to the general public that not to deal or transact with the above said person .e. Mohd. Ahmad Shaik inspite of this notice and information if anybody deals with the above mentioned property with the above mentioned persons, you yourself will be held responsible for the cost and consequences.

6. It is further informed that said Mohd. Ahmad Shaik had no right, title or interest over the remaining property and accordingly advise you client and his sons not to deal with the said property in any manner whatsoever, that inspite of it your clients chooses to do anything in regard to the said property, your client and his sons will be unnecessarily involved into a false litigation for which your clients alone are responsible for the same.

Hence this public notice.

Sd/- N.B. Diwanji, Advocate
Near Water Tank, Samata Colony, Brahampur, Kalburagi